తెలుగు దినపత్రిక

సూర్యోదయ వార్త

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 30 | ఆదివారం 25-10-2026 | పేజీలు :4 | వెల: 2


ఎల్‌నినో రికార్డు

తొలిసారిగా 30 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు

పసిఫిక్‌లో రికార్డు ఉష్ణోగ్రతలు నమోదు

సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత 30 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు

పేర్కొన్న అమెరికా జాతీయ సముద్ర, వాతావరణ పరిపాలనా సంస్థ



పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నినో ప్రపంచాన్ని భయపెడుతోంది. పసిఫిక్ ప్రాంతంలో అసాధారణ వేడితో కొత్త రికార్డు సృష్టించింది. అక్టోబర్ 22, 2026న భూమధ్య రేఖ పసిఫిక్ ప్రాంతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సుమారు 30 డిగ్రీల సెల్సియస్‌కు చేరినట్లు అమెరికా జాతీయ సముద్ర, వాతావరణ పరిపాలనా సంస్థ (ఎన్‌ఓఏఏ) పేర్కొంది. ఈ పరిణామాలు మరింతగా బలపడుతున్న ఎల్‌నినోను సూచిస్తున్నాయి. - హైదరాబాద్ సూర్యోదయ వార్త

నేనే బ్రాండ్ అంబాసిడర్


హైదరాబాద్: 'రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే మీకు నేను బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటా. మీకు ఏమి కావాలో చెప్పండి చేయడానికి రెడీ. మీ పెట్టుబడులు రెండింతలు చేయండి. దేశం ఆయుధాలను దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఆయుధ రంగంలో సూపర్ పవర్‌గా ఎదగాలి. రక్షణ రంగంలో ప్రపంచస్థాయిలో అగ్రగామిగా భారత్‌ను చూడాలన్నది నా ఆకాంక్ష. యుద్ధానికి అవసరమైన సాంకేతికతను దిగుమతి చేసుకునేస్థాయి నుంచి రక్షణ సాంకేతిక ఎగుమతులు చేసే దేశంగా భారత్ ఎదగాలి. యుద్ధం కోసమే కాకుండా, శాంతిని కాపాడేందుకు కూడా ఆయుధాలు అవసరం. శత్రువులు యుద్ధానికి దిగకుండా నిరోధించే శక్తి కూడా మనకు ఒక వ్యూహాత్మక ఆధిక్యాన్ని ఇస్తుంది. దేశ రక్షణ పరిశ్రమకు తెలంగాణ అతిపెద్ద పారిశ్రామిక కేంద్రంగా ఎదగాలి. మీ పెట్టుబడులకు నాది పూచీ. మీ పెట్టుబడులకు రెట్టింపు లాభాలు పొందేలా ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది. లక్ష్యాన్ని సాధించడానికి నా నుంచి మీకు ఎలాంటి సహకారం కావాలో చెప్పండి. నేను చేస్తాను' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రక్ష ఎక్స్‌పో--2026 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి తాజ్ ఫలక్‌నుమాలో రక్షణ, వాయు, అంతరిక్ష పరికరాల ఉత్పత్తి సంస్థలకు చెందిన పారిశ్రామికవేత్తలు, రక్షణ రంగ ప్రముఖులకు ఇచ్చిన విందు సందర్భంగా రేవంత్



మాట్లాడారు.

'భారత్‌లో హైదరాబాద్ ఒక వ్యూహాత్మకమైన ప్రదేశంగా కీలకమైన స్థానంలో ఉంది. హైదరాబాద్ అత్యంత సురక్షితమైన నగరం. అనేక ముఖ్యమైన పరిశోధనా సంస్థలకు నిలయం. భారత సైన్యం, వైమానిక దళాలకు సంబంధించిన అనేక ముఖ్యమైన వ్యూహాత్మక కేంద్రాలు ఇక్కడున్నాయి. దక్షిణ భారతదేశంలో సముద్రతీరం లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ. అయినప్పటికీ, భారత నౌకాదళానికి రాష్ట్రం కీలకమైన సేవలు అందిస్తోంది. తెలంగాణలోని వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వ్ ఫారెస్ట్‌లో అత్యంత తక్కువ పౌనఃపున్యాల నౌకాదళ రాడార్ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రక్షణ, వాయు, అంతరిక్ష రంగాల్లోని పరిశ్రమల్లో పనిచేయడానికి అత్యంత నిపుణులైన యువత అవసరం ఉందని, ఆ యువత తెలంగాణలో లభిస్తారని చెప్పారు.

అందుకోసం తాము స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి.. దానిని పారిశ్రామికవేత్త చేతిలో పెట్టామన్నారు. 'రాష్ట్రంలో పాలసీ పెరాలసిస్ లేదుం. రాజకీయంగా, సైద్ధాంతికంగా భిన్నాభిప్రాయాలున్నా.. పెట్టుబడులు, అభివృద్ధి విషయంలో మాకు ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు. కీలక రంగాల్లో ఉన్న వారంతా పెద్ద పెద్ద లక్ష్యాలతో ఆలోచనలు చేయాలి. మన దగ్గర తెలివైన, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, అవసరమైన వనరులున్నాయి. త్వరలోనే ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 2.0ను విడుదల చేయబోతున్నాం'



దేశంలో ఎక్కడా లేనివిధంగా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్

- సంక్షేమానికి సంబంధించి నవంబర్‌లో ముఖ్యమంత్రితో చర్చ
- కొన్ని న్యాయస్థానాల తీర్పులు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి
- టీపీసీసీ లీగల్ సెల్ కార్యవర్గ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

- వివరాలు 2 లో..

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కల సాకారం చేస్తాం

- న్యాయపరమైన చిక్కులు లేకుండా నివాసయోగ్యమైన ప్రాంతంలో స్థలాలు ఇచ్చేందుకు కార్యాచరణ
- జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- వివరాలు 2 లో..



అన్యాయాలను చూడలేక నక్సలైట్‌గా మారా..!!

తర్వాత న్యాయవాది, ఎమ్మెల్యే, మంత్రి అవుతానని ఊహించలేదు

మహిళా రాజకీయ నాయకత్వంలో అడ్డంకులను అధిగమించి నిర్ణయాధికారాన్ని సాధించాలి

పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు మహిళల నాయకత్వంపై సదస్సులో మంత్రి సీతక్క



మూడు బ్యారేజీల వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే

బీఆర్ఎస్ విషప్రచారం

- ఎల్‌నినోనూ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారు
- పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే రైతులపై కరువు దెబ్బ తగ్గేది
- గోబెల్స్‌ను మించిపోయిన కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రచారం
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్ సూర్యోదయ వార్త

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటూ, ఎల్‌నినో పరిస్థితులను సైతం రాజకీయ ప్రయోజనాలకు వాడుకునేందుకు బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు చేస్తున్న ప్రచారం జోసెఫ్ గోబెల్స్‌ను మించిపోయిందని విమర్శించారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. మేడిగడ్డలో డిజైన్, నిర్మాణం, నిర్వహణ లోపాలను గత ప్రభుత్వ హయాంలోనే జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ) గుర్తించిందని తెలిపారు. మూడు బ్యారేజీల వైఫల్యాలపై సాంకేతిక, న్యాయ విచారణలు, విజిలెన్స్ నివేదికలు స్పష్టమైన విషయాలను వెల్లడించాయని పేర్కొన్నారు. పేలవమైన డిజైన్, నిర్మాణమే బ్యారేజీల దుస్థితికి కారణమని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తెలంగాణ రైతాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.

పూర్తికాని ప్రాజెక్టులతో రైతులకు నష్టం

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, ఎస్ఎల్‌బీసీ, సీతారామ తదితర ప్రాజెక్టులను పూర్తిచేసి ఉంటే ప్రస్తుత కరువు పరిస్థితుల్లో రైతుల కష్టాలు తగ్గేవని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రాణహిత-చేవెళ్ల, దేవాదుల తదితర ప్రాజెక్టులను పూర్తిచేసి ఉంటే కరువును మరింత సమర్థంగా

హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

- భోపాల్ బస్సులో రూ.1.1 కోట్ల విలువైన మెథాంఫెటమిన్ సీజ్
- ప్రాథమిక విచారణలో వెలుగులోకి కీలక విషయాలు..



హైదరాబాద్ సూర్యోదయ వార్త

నగరంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు భారీ డ్రగ్స్ రాకెట్‌ను గుట్టురట్టు చేశారు. భోపాల్ నుంచి హైదరాబాద్ వస్తున్న ఓ ప్రైవేట్ ప్రయాణికుల బస్సులో తనిఖీలు చేపట్టి, సుమారు రూ.1.1 కోట్ల విలువైన 1.136 కిలోల మెథాంఫెటమిన్ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు.

ఖచ్చితమైన నిఘా సమాచారం మేరకు డీఆర్ఐ హైదరాబాద్ జోనల్ యూనిట్ అధికారులు ఈ ఆపరేషన్ నిర్వహించారు. బస్సును క్షుణ్ణంగా తనిఖీ

క్షేత్రస్థాయిలో పనిచేయకుంటే పోస్టులెందుకు?

- పదవులను వేరే వాళ్లకు ఇచ్చేయండి
- పనిచేయకుండా హైదరాబాద్‌లో ఉంటే ఏం లాభం?
- తెలంగాణ అంటే హైదరాబాద్ ఒక్కటే కాదు..
- బీజేపీ నేతలకు సునీల్ బన్సల్ వార్నింగ్

హైదరాబాద్ సూర్యోదయ వార్త



క్షేత్రస్థాయిలోకి వెళ్లి పనిచేయని వారికి పోస్టులెందుకని బీజేపీ నాయకులపై ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సునీల్ బన్సల్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేసినట్లు సమాచారం. మీ వల్ల కాకపోతే మీ పదవులను వేరే వాళ్లకు ఇవ్వొచ్చు కదా అని ఆయన ఘాటుగా చెప్పినట్లు తెలిసింది. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికలకు అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసేందుకు శనివారం ఒక హోటల్‌లో జరిగిన కోర్ కమిటీ సమావేశంలో, ఆ తరువాత పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పదాధికారుల సమావేశంలో బన్సల్ స్థాయిలో మాస్ వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. తెలంగాణ అంటే ఒక్క హైదరాబాద్ కాదని, రాష్ట్ర కార్యాలయం చుట్టూరా తిరిగితే వచ్చేదేమీ లేదని చెప్పారు. క్షేత్రస్థాయికి వెళ్లకుండా ఇక్కడ నాయకుల చుట్టూ తిరిగితే పార్టీ ఎలా ఎదుగుతుందని మండిపడ్డారు. నాయకులు బహిరంగ సభల్లో మాట్లాడే దానికంటే క్షేత్రస్థాయిలో చిన్న సమూహాలతో కలిసి, వారితో మమేకమై మాట్లాడితే ఆ ప్రభావం వేరుగా ఉంటుందని హితబోధ చేశారు. పార్టీ నాయకత్వం ఇచ్చిన కార్యక్రమాలను సక్రమంగా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉందని, రాబోయే ప్రతీ ఎన్నిక కీలకమేనని సునీల్ బన్సల్ చెప్పారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయకుండా ఆశలు పెంచుకోవడం వల్ల ప్రయోజనం ఉండదన్నారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారు పార్టీ పదవులకు రాజీనామా చేసి, వారి వారి నియోజకవర్గాల్లో పనిచేసుకోవాలని చెప్పారు. ఇకపై తాను రాష్ట్రంలోనే ఉండి పూర్తిస్థాయి సమయం కేటాయించనున్నట్లు చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు వేదికను ఇప్పటి నుంచే తయారు చేసే ప్రక్రియలో భాగంగానే బన్సల్ కాస్త కఠినంగానే మాట్లాడినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ చేయాలనుకున్న వారిలో ముగ్గురు చొప్పున ఎంపిక చేసిన పేర్లను అధిష్టానానికి పంపించనున్నారు.

టీజీహెచ్ఆర్సీ సుమోటోగా "సరకా" ఘటన

- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ నుంచి నివేదికకు ఆదేశం
- నవంబర్ 26లోగా నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌కు ఆదేశం

అల్లూరి జిల్లాలో ఘోరం

బ్లాస్టింగ్ వల్ల ఏడుగురి మృతి

అనంతగిరి మండలం పినకోట దగ్గర ఘటన

2 లో



జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు సాత్విక శ్రీని ఎంపిక

సాత్విక శ్రీ నీ అభినందించిన ఉపాధ్యాయ బృందం. తల్లిదండ్రులు

ములుగు. వెంకటాపూర్ అక్టోబర్ 24 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి గ్రామానికి చెందిన మద్దెల సురేష్ సంధ్య దంపతుల కుమార్తె ఎం. సాత్విక శ్రీని జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంఎి కైంది. చిట్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలి కల, పాఠశాల కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదు వుతున్న సాత్విక శ్రీని ఈనెల అక్టోబర్ 13,14 తేదీల్లో సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన అండర్-19 జూనియర్ కళాశాల కబడ్డీ రాష్ట్రస్థాయి శాంపియన్ షిప్‌లో వరంగల్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవ హరించింది. ఈ ప్రతిభతో జాతీయస్థాయిలో ఆడే అవకాశం దక్కించుకుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి. వైస్ ప్రిన్సిపాల్ ఎస్ మాలతి. జూనియర్ వైస్.ప్రిన్సిపాల్ కే.శారద ఫిజికల్ డైరెక్టర్ ఎం. వెన్నెల పీఈటి కే. శారద. ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు సురేష్ సంధ్య హర్షం వ్యక్తం చేశారు.

యాచకుడి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చేతిపంపుపై అధికారుల నిర్లక్ష్యం!

అంత్యక్రియల ఖర్చులు పోను మిగిలిన సొమ్ముతో ఏర్పాటు.. నేడు మరమ్మతులకు నోచుకోని దుస్థితి



సుజాతనగర్, అక్టోబర్ 24 (సూర్యోదయ వార్త)

ఓ నిరుపేద యాచకుడి అంత్యక్రియల్లో మిగిలిన డబ్బుతో ప్రజల దాహార్తి తీర్చాలనే గొప్ప సంకల్పంతో ఏర్పాటు చేసిన చేతిపంపు నేడు నిర్లక్ష్యానికి గురైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మున్సిపాలిటీ పరిధిలోని 21వ డివిజన్ సింగభూపాలెం ప్రాజెక్టు వద్ద ఉన్న ఈ చేతిపంపు పాడై నీరు రాక నిరుపయోగంగా మారింది. గతంలో సుజాతనగర్‌లో యాచక వృత్తితో జీవించిన ఓ నిరుపేద వ్యక్తి మరణించగా, ఆయనకు ఎవరూ లేకపోవడంతో స్థానికులు చందాలు సేకరించి అంత్యక్రియలు నిర్వహించారు. అనంతరం మిగిలిన సొమ్ముతో ఆయన జ్ఞాపకార్థం ప్రజలకు ఉపయోగపడేలా ఈ చేతిపంపును ఏర్పాటు చేశారు. రైతులు, పశువుల కాపరులు, గొర్రెల కాపరులు, చేపలు కొనుగోలు చేసేందుకు వచ్చే ప్రజలు, బాటసారులకు ఇది దాహార్తి తీర్చేది. మానవత్వానికి ప్రతీకగా నిలిచిన ఈ చేతిపంపు నేడు మరమ్మతులు లేక మూలకు చేరడం పట్ల స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి చేతిపంపునకు మరమ్మతులు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని 21వ డివిజన్ వాసులు కోరుతున్నారు.

సుజాతనగర్‌లో వెలగని వీధి దీపాలు

- **కొత్తగూడెం కార్పొరేషన్ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం!**
- **నెలల తరబడి వెలగని దీపాలు..**
- **ప్రజల సొంత ఖర్చులతో వెలుగులు**
- **। ఫిర్యాదులు చేసినా స్పందన కరువు!**



సుజాతనగర్, అక్టోబర్ 24 (సూర్యోదయ వార్త):

వీధి దీపాలు వెలిగించాల్సిన కొత్తగూడెం నగరపాలక సంస్థ నిద్రావస్థలో ఉండటంతో సుజాతనగర్‌లోని 22వ డివిజన్ ప్రజలు చీకట్లోనే జీవనం సాగించాల్సిన దుస్థితి నెలకొంది. విద్యుత్ స్తంభాలు ఉన్నాయి.. వీధి దీపాలు ఉన్నాయి.. కానీ నెలల తరబడి వెలగడం లేదు! ప్రజలకు కనీస సౌకర్యమైన వీధి వెలుగులను అందించడంలోనూ అధికారులు విఫలమవుతున్నారనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. వీధి దీపాలు పనిచేయకపోవడంతో స్థానికులు తమ ఇళ్ల ముందు సొంత డబ్బులతో 50, 100 వాట్ల ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. విద్యుత్ బిల్లులను సైతం వారే భరిస్తున్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలే తమ జేబుల నుంచి ఖర్చు చేయాల్సి వస్తోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం ఆరు గంటలు దాటితే వీధులన్నీ చీకటిమయంగా మారుతున్నాయి. ట్యూషన్లకు వెళ్లే పిల్లలు, పనుల నుంచి ఇళ్లకు చేరుకునే మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీధి కుక్కల సంచారం, దొంగతనాల భయంతో రాత్రివేళ బయటకు రావాలంటేనే భయపడాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు. వీధి దీపాల నిర్వహణ నగరపాలక సంస్థ బాధ్యత కాదా? నెలల తరబడి దీపాలు వెలగకపోయినా వాటిని మరమ్మతు చేయించేవారు లేరా? ప్రజల సమస్యలు అధికారుల దృష్టికి వెళ్లినా పరిష్కారం ఎందుకు లభించడం లేదనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్పందించి 22వ డివిజన్‌లోని వీధి దీపాల పరిస్థితిని పరిశీలించి, పనిచేయని దీపాలకు తక్షణమే మరమ్మతులు చేయించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. హామీలతో కాకుండా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుని తమ వీధుల్లో వెలుగులు నింపాలని కోరుతున్నారు.

బాలున్నగూడెం యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ

- **మంగపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు- బాడిషా ఆదినారాయణ..**
- **క్రీడలు శారీరక ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో మేలు.**
- **యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల వైపు మొగ్గు చూపాలి..**
- **తెలంగాణ యువజన కాంగ్రెస్ సెక్రెటరీ కుంజా సూర్య యువతకు సూచన...**

మంగపేట. ములుగు జిల్లా అక్టోబర్ 24 (సూర్యోదయ వార్త.)



ములుగు జిల్లా మంగపేట మండలంలోని బాలన్నగూడెం గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం వాలీబాల్ కిట్టులు బాలన్నగూడెం యువతకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ క్రీడలు శారీరిక ఆరోగ్యాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, స్నేహభావం, పరస్పర గౌరవం పెంపొందు తాయని అన్నారు. యువత చదువుతోపాటు క్రీడల పైన ఆసక్తి పెంచుకొని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకో వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో... మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నూతలకంటి రాజు, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు బిల్వాటి నరేష్, పాయం సతీష్. యూత్ కాంగ్రెస్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ భూక్య కుమార్. బాలన్నగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు చీమల శీను, గ్రామ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

పారిశుద్య పనులను దగ్గరుండి చేయిస్తున్న సీతంపేట బంజారా సర్పంచ్ జానకి రామ్

సుజాతనగర్ సూర్యోదయ వార్త అక్టోబర్ 24 :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల పరిధిలోని సీతంపేట బంజారా గ్రామ పంచాయతీలో పారిశుద్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రామంలో మురుగు కాలువలు పూడుకుపోయి, ప్లాస్టిక్, మురుగునీరు రోడ్డుపైకి వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన సర్పంచ్ జానకి రామ్ నాయక్ దగ్గరుండి జేసీబీ సహాయంతో పూడికతీత పనులు చేయిస్తున్నారు. పంట పొలాలకు వెళ్లే దారిలో,



గ్రామ శివారులో పేరుకుపోయిన చెత్త, ముళ్ల పొదలు, కాలువల్లో పూడికను జేసీబీ తో తొలగించి, నీటి ప్రవా హానికి అడ్డంకులు లేకుండా చేస్తున్నారు. వర్షాకాలంలో మురుగునీరు ఇళ్లలోకి రాకుండా, దోమల బెడద తగ్గించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ తెలి పారు.గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ స్వయంగా రంగంలోకి దిగి పనులు పర్యవేక్షించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్యంతో పాటు గ్రామంలో పెండింగ్ లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని, ప్లాస్టిక్ లేని ఊరిగా చేస్తామని సర్పంచ్ జానకి రామ్ తెలిపారు.

అటవీ సరిహద్దు వివాదాలు పరిష్కరించి, భూముల రీ సర్వేను వేగవంతం చేయాలి

- **రెవెన్యూ, అటవీ శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ**
- **రైతులకు ముందస్తు సమాచారం ఇచ్చి రీ సర్వే చేపట్టాలి**
- **భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ సమీక్ష...**

ములుగు. అక్టోబర్ 24.(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)



అటవీ సరిహద్దు వివాదాలను పరిష్కరించి, భూముల రీ సర్వే పనులను వేగవంతం చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ ఆదేశించారు. రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించాలని సూచించారు. శనివారం భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భూముల రీ సర్వే పురోగతి, బృందాల ఏర్పాటు, అటవీ సరిహద్దు వివాదాలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ములుగు సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా లోకేశ్ కుమార్ మాట్లాడుతూ రీ సర్వే పనులు సక్రమంగా సాగేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అటవీ సరిహద్దు వివాదాలను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రీ సర్వే చేపట్టే ముందు సంబంధిత రైతులకు సమాచారం అందించాలని తెలి పారు. ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న రైతులకు కూడా వారి భూముల్లో సర్వే నిర్వహించే తేదీలను ముందుగానే తెలియజేసి, వారు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రీసర్వే సందర్భంగా క్షేత్రస్థాయి రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. సర్వే వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.రీ సర్వే పనులకు అవసరమైన అదనపు రోవర్ పరికరాలను ప్రభుత్వం తగిన సంఖ్యలో సమకూరు స్తుందని తెలిపారు. భూ భారతి తరహాలో రీ సర్వే కోసం ప్రత్యేకంగా కొత్త పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. సిబ్బంది, పరికరాలను సమర్థంగా వినియోగించుకొని పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, సర్వే, భూ రికార్డుల శాఖ సహాయ సంచాలకులు కిషన్ ప్రసాద్, డిప్యూటీ తహ సీల్దార్లు నితీష్, మల్లేశ్వర్‌రావు, సర్వేయర్ గుణవంత్‌రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..




నషా ముక్త్ భారత్ కార్యక్రమాలను విజయవంతం చేయాలి


గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ ఐఏఎస్..

ములుగు. అక్టోబర్ 24 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా అక్టోబర్ 28న నిర్వహించనున్న కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, భారత రెడ్‌క్రాస్ సంస్థ తెలంగాణ రాష్ట్ర శాఖ చైర్మన్ దాన కిషోర్ ఐఏఎస్ సూచించారు.శనివారం జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా రెడ్‌క్రాస్ శాఖల ప్రతినిధులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కార్యక్రమాల ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించారు. ములుగు సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా



అక్టోబర్ 28న నిర్వహించనున్న ప్రతిజ్ఞ, అవగాహన ర్యాలీ, రక్తదాన శిబిరాలకు ఏర్పాట్లు చేపట్టాలని దాన కిషోర్ సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, మత్తు రహిత సమాజ నిర్మాణంలో ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ అల్లం అప్పయ్య, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, సెక్రటరీ రాజి రెడ్డి, కోశాధికారి శిరుప సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు...



బోర్ వెల్ రీఛార్జ్ తో భూగర్భ జలాలు పెంపు

- **పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన. ములుగు డిపిఓ - కొండా వెంకయ్య...**
- **లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్. మొగిలిపల్లి రవీందర్..**
- **ఇంకుడు గుంతలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి..**

తాడ్వాయి. ములుగు జిల్లా. అక్టోబర్ 24 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)




ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం లింగాల గ్రామపంచాయితీ పరిదిలో శనివారం సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్ ఆధ్వర్యంలో లింగాల గ్రామ పంచాయతీకి ముఖ్య అతిథిగా వచ్చిన డిపిఓ కొండా వెంకయ్య కోడిశాల లో వివి జి రామ్ -జి పథకం ద్వారా బోర్ వెల్ రీఛార్జ్ పిట్ ఇంకుడు గుంతలు పనులను ప్రారంభించిన జిల్లా అధికారి డిపిఓ వెంకయ్య గ్రామపంచాయతీ సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్ ఆధ్వర్యంలో ఈ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్ మాట్లాడుతూ గ్రామంలో ఇంకుడు గుంతలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోడం రాజేష్ రాఘవపట్నం పంచాయతీ కార్యదర్శి సారయ్య వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు.

- విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడమే లక్ష్యం..
- ఎస్సై. చల్లా రాజు..



ములుగు. వెంకటాపూర్ అక్టోబర్ 24(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

పోలీస్ అమరవీరుల వారోత్సవాలు పురస్కరించుకొని ములుగు జిల్లా వెంకటాపూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని ఓ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎస్సై చల్ల రాజు వ్యాసరచన పోటీలను పరిశీలించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి వ్యాసరచన పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ . పాఠశాల ప్రిన్సిపల్. పోశాల వీరమల్లు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెరిగిన ఇంటి పన్నుతో యజమానుల్లో ఆందోళన...



ములుగు. అక్టోబర్ 24(సూర్యదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు మున్సిపాలిటీలో పెరిగిన ఇంటి పన్నులతో ఆస్తి యజమానులు ఆందోళన చెందుతున్నారు. భువన్. సర్వేలో నివాస. వ్యాపార. భవనాలు. ఖాళీ స్థలాలను కొలిచి జియో ట్యాగింగ్ చేస్తున్నారు. మున్సిపల్ చట్టం ప్రకారం పన్నులు విధిస్తుండడంతో గ్రామపంచాయతీ తో పోలిస్తే 100-200 రేట్లు పెరిగాయని యజమానులు వాపోతున్నారు. ఓ విద్యాసంస్థ భవనాలకు ఏకంగా రూ. 3.35 లక్షల వార్షిక పన్ను వేధించడం చర్చనీయాసమైంది..

మంగపేటలో పుష్కర ఘాట్ నిర్మాణ పనులు ప్రారంభం..

రూ.. 6.45 కోట్లతో గోదావరి తీరంలో నిర్మాణం.





మంగపేట. ములుగు జిల్లా. అక్టోబర్ 24(సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని గోదావరి నది తీరంలో పుష్కర ఘాటు నిర్మాణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర పంచాయతీరాజ్.. గ్రామీణ అభివృద్ధి. నీటి సరఫరా. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి- ధనసరి అనసూయ సీతక్క చొరవతో మంగపేట లోనే కోడుమూరు సమీపంలోనే ఈ నిర్మాణ పనులు చేపడుతున్నారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో రూ. 6.45 కోట్ల వ్యయంతో పుష్కర ఘాట్ ను నిర్మిస్తున్నారు. పుష్కర స్నానాల కోసం మంగపేట పుష్కర ఘాటు వద్దకు లక్షలాదిమంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో అందుకు అనుగుణంగా ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తోట రవీందర్. రెవిన్యూ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్. జిపిఓ రాములు. గుత్తేదారులు నాగమల్లేశ్వరరావు సు రూప నేని నాగేశ్వరరావు. కాంగ్రెస్ పార్టీ మంగపేట గ్రామ కమిటీ అధ్యక్షులు. సయ్యద్ హుస్సేన్. స్థానికులు బద్ది సమ్మయ్య. పెందోట సతీష్. సాయిని నాగార్జున. ఎర్రావుల కృష్ణ. పానేం మదనయ్య..పానేం నరసింహారావు. భయ భాస్కర్. ప్రవీణ్. ఎల్ పి శ్రీను. తదితరులు పాల్గొన్నారు...

ములుగు జిజిహెచ్ లో తొలిసారి ఎముకల ఆపరేషన్...

డా. రామ్మోహన్ నేతృత్వంలో వైద్యులు బృందం ఇద్దరు వ్యక్తుల చేతులకు ఆపరేషన్..



ములుగు. అక్టోబర్ 24 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ఎముకల సంబంధిత వైద్య విభాగంలో ములుగు జిజిహెచ్ ముందడుగు వేసింది. ఆపరేషన్ థియేటర్ సముదాయంలోనే ఆర్థోపెడిక్స్ విభాగం ఆధ్వర్యంలో శనివారం తొలిసారిగా వైద్యులు రెండు శాస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. ఆర్థోపెడిక్స్ విభాగాధికారి డా. రామ్మోహన్ నేతృత్వంలో వైద్య బృందం ఇద్దరు వ్యక్తుల చేతులకు ఆపరేషన్ చేశారు. ఒకరికి గతంలో అమర్చిన ప్లేట్ ను తొలగించగా మరొకరికి కొత్తగా అమర్చారు...

పీహెచ్‌సీ రొయ్యూరులో ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో తనిఖీలు..

చల్వాక గ్రామంలోని ఆసుపత్రిలో మందుల నిల్వలు, రిజిస్టర్లు, వైద్య సేవల పరిశీలన..

ఏటూరు నాగారం. ములుగు జిల్లా అక్టోబర్ 24 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ఏ టూరునాగారం మండలం చల్వాక గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ) రొయ్యూరును ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సందర్శించి, ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా డ్రగ్ స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి, మందుల నిల్వలను పరిశీలించారు. జనరల్ ఫార్మసీ, ఆయుష్ ఫార్మసీల్లో మందుల లభ్యతను, రోగులకు మందుల పంపిణీ జరుగుతున్న తీరును పరిశీలించారు.ఆసుపత్రిలోని వార్డులను సందర్శించి, చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో దోమల వ్యాప్తి, దోమల నివారణకు చేపడుతున్న చర్యలు, స్ప్రేయింగ్ కార్యక్రమాల గురించి వైద్య సిబ్బందిని





వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఇన్‌పేషెంట్ (ఐపీ) మరియు అవుట్‌పేషెంట్ (ఓపీ) రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణను సందర్శించి, పరిసరాల పరిస్థితులను కూడా తనిఖీ చేశారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, మందుల నిల్వలు, పంపిణీ, రికార్డుల నిర్వహణ, ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతపై నిరంతరం దృష్టి సారించాలని పీఓ సూచించారు....

ప్రమాదం పొంచి ఉంది... ఆదమరిస్తే అంతే సంగతి..!

ప్రమాదకరంగా మారిన కొండాయి తాత్కాలిక రోడ్డు.

ఏటూరు నాగారం. ములుగు జిల్లా అక్టోబర్ 24 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం కొండాయి. జంపన్న వాగు బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక రోడ్డు ప్రమాదకరంగా మారింది. వాగు దాటేందుకు తూములు ఏర్పాటు చేసి పటిష్టంగా రోడ్డు నిర్మించాల్సి ఉండగా నామమాత్రంగా మట్టి పోసి వదిలేశారని విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్డు గుంతల మయంగా ఉండడంతో రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. వెంటనే రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని స్థానికుల కోరుతున్నారు.



గుత్తి కోయ విద్యార్థులకు ఆధార్ నమోదు

40 మంది. పాఠశాల. అంగన్వాడి విద్యార్థులకు ఆధార్ నమోదు.

ఏటూరు నాగారం. అక్టోబర్ 24. (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా ఏలూరు నాగారంలోని గుర్రాల బావి గుత్తి కోయగూడెంలో గత 20 ఏళ్లుగా నివసిస్తున్న కుటుంబాల విద్యార్థులకు ఆధార్ నమోదు చేశారు. ఆధార్ కార్డులు లేక చదువులకు దూరమవుతున్న పాఠశాల. అంగన్వాడికి చెందిన 40 మంది విద్యార్థులకు ఎడ్యుకేషన్ వెల్ఫేర్ మొబైల్ ఆధార్ సెంటర్ ద్వారా నమోదు ప్రక్రియ చేపట్టారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఇరుప బాలాజీ.. అంగన్వాడి టీచర్ రజిత. గ్రామ పెద్ద దేవయ్య. ఆధార్ ఆపరేటర్ అజహర్ తదితరులు పాల్గొన్నారు..



గుండెపోటుతో 28 ఏళ్ల రైల్వే ఉద్యోగి ఉదయ్ మృతి

- ఇద్దరికి చూపునిచ్చేలా కుటుంబ సభ్యుల నిర్ణయం
- కన్నీటిపర్వతమైన సహోద్యోగులు

కొత్తగూడెం, అక్టోబర్ 24 (సూర్యోదయ వార్త)

గుండెపోటుతో అకాల మరణం చెందిన 28 ఏళ్ల రైల్వే ఉద్యోగి అరవపల్లి ఉదయ్ కుమార్ నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ రైటర్ బస్తీ, గొల్లగూడెం రైల్వే కాలనీకి చెందిన ఉదయ్ కుమార్ బీడీసీఆర్ రైల్వేలో అసిస్టెంట్ టీఆర్‌డీ గ్రూప్-డి ఉద్యోగిగా పనిచేస్తున్నారు. శనివారం విధుల్లో ఉండగా గుండెపోటుకు గురికావడంతో ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. తీరని విషాదంలోనూ ఉదయ్ నేత్రాలను దానం చేయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు. గర్వాల్ కంటి ఆసుపత్రికి నేత్రాలను దానం చేసి మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముందుకొచ్చారు. ఉదయ్‌కు భార్య, ఇద్దరు





పిల్లలు, తల్లి ఉన్నారు. యువకుడి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. విషయం తెలుసుకున్న ఆయన సహోద్యోగి రైల్వే రమేష్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి చేరుకుని ఉదయ్ పార్థివదేహాన్ని చూసి కన్నీరుమున్నీరయ్యారు. ఆయనను ఓదార్చడం అక్కడున్న వారికి కష్టంగా మారింది. ఉదయ్ కుటుంబ సభ్యుల నేత్రదాన నిర్ణయం పలువురికి స్ఫూర్తిగా నిలిచిందని భౌతికంగా ఉదయ్ తమ మధ్య లేనప్పటికి కుటుంబ సభ్యుల నిర్ణయంతో చిరంజీవిగా నిలిచాడని ఆయన పేర్కొన్నారు.

మై హోమ్ అవతార్ జంక్షన్ ట్రాఫిక్ సమస్యపై ఎమ్మెల్యేకు వినతి

: నార్సింగి సర్కిల్ పరిధిలోని మై హోమ్ అవతార్ జంక్షన్ వద్ద నెలకొన్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కోరుతూ మై హోమ్ అవతార్, హాల్‌మార్క్ విసినియా నివాసితులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. షేక్‌పేట్ నుంచి ఎంజీఐటీ కళాశాల వరకు ప్రతిపాదించిన పైప్‌లైన్ రోడ్డు విస్తరణ, అనుసంధానం నేపథ్యంలో భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

ప్రతిపాదిత రోడ్డు నిర్మాణం వల్ల ముస్కి చెరువు జీవవైవిధ్యానికి నష్టం కలగకుండా, సంకటహర హనుమాన్ ఆలయానికి వచ్చే భక్తులతో పాటు సమీప నివాస సముదాయాల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ఫ్లైఓవర్ నిర్మాణంతో పాటు ఇతర సాంకేతిక ప్రత్యామ్నాయాలను కూడా పరిశీలించాలని కోరారు. నివాసితుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఈ అంశంపై హెచ్ఎండీఏ కమిషనర్‌కు లేఖ రాశారు. ప్రజల అభ్యంతరాలు, సమస్యలను పరిగణనలోకి తీసుకోకుండా అధికారులు ముందుకు వెళితే, తానే స్వయంగా ప్రాంతాన్ని సందర్శించి ప్రజల పక్షాన నిలబడతానని హామీ ఇచ్చారు.



రోమియో జూలియట్' మూవీ రొమాంటిక్ యాక్షన్ పోస్టర్

హర్షిత్, విశాఖ ధిమాన్ జంటగా నటిస్తున్న 'రోమియో జూలియట్' సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. భార్గవ్ మాచర్ల రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ సమర్పిస్తుండగా, నవరస ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సుందీప్ ఎన్, వెంకటేశ్వరరావు చల్లగుళ్ల నిర్మిస్తున్నారు.

దసరా పర్వదినం సందర్భంగా మేకర్స్ ఈ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. 'రోమియో జూలియట్' నవంబర్ 13న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ రొమాన్స్, యాక్షన్ అంశాల కలయికతో ఆకట్టుకుంటోంది.పోస్టర్‌లో హర్షిత్ సన్‌గ్లాసెస్ ధరించి, చేతిలో గన్‌తో స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. విశాఖ ధిమాన్ ఎరుపు రంగు దుస్తుల్లో అందంగా కనిపిస్తున్నారు. చుట్టూ ముళ్ల తీగలు, ఎర్ర గులాబీలు, గాలిలో ఎగురుతున్న పూలరేకులు కనిపిస్తున్నాయి. బుల్లెట్లు పోస్టర్‌కు యాక్షన్ ఫీల్‌ను తీసుకొస్తే, గులాబీలు, ఎరుపు రంగు రొమాంటిక్ కోణాన్ని హైలైట్ చేస్తున్నాయి.

ఇప్పటికే రెబల్ స్టార్ ప్రభాస్ విడుదల చేసిన ఈ సినిమా 'స్టోరీ రివీల్' గ్లింప్స్ కూడా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ట్యుయేషన్‌షిప్స్, క్యాజువల్ రిలేషన్‌షిప్స్, బ్రేకప్స్, యువ జంటల మధ్య మారుతున్న సంబంధాలను 'రోమియో జూలియట్' ప్రజెంట్ చేయనుంది. నేటి యువత తమ ప్రేమ సంబంధాల్లో ఎదుర్కొంటున్న అనుభవాలు, ఆలోచనలకు అద్దం పట్టే కథతో జెన్-జెడ్ ప్రేక్షకులని అలరించేలా వుంటుంది.

ఈ సినిమాలో వైవా హర్ష, సిరి హనుమంత్, ప్రసాద్ బెహరా, ప్రభాస్ శ్రీను, అజయ్ ఘోష్, అజయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

భార్గవ్ మాచర్ల, ప్రశాంత్ రాగతి కథను అందించగా, గోపీసుందర్ సంగీతం సమకూరుస్తున్నారు. అభిరాజ్ నాయర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, యువ కిరణ్ ఎడిటింగ్ . కార్తా ప్రొడక్షన్స్ ధీరజ్ పొనుగోటి, ప్రకీర్తి ఉప్పలపాటి ప్రొడక్షన్ డిజైనర్స్.

నటీనటులు: హర్షిత్, విశాఖ ధిమాన్, వైవా హర్ష, సిరి హనుమంత్, ప్రసాద్ బెహరా, ప్రభాస్ శ్రీను, అజయ్ ఘోష్, అజయ్




రియాలిటీ' మూవీ నుంచి వీడియో సాంగ్ 'భజ గోవిందం' రిలీజ్

ప్రామిసింగ్ హీరో కిరణ్ అబ్బవరం తన ప్రతిష్టాత్మక చిత్రం 'రియాలిటీ'తో నిత్యజీవితంలోని సహజమైన భావోద్వేగాలను, మన చుట్టూ ఉండే చిన్న చిన్న ఆనందాలను అందంగా ప్రజెంట్ చేయడానికి సిద్ధమవుతున్నారు. 'క', 'కె-రాంప్' చిత్రాల విజయాలతో జోరుమీదున్న ఆయన, ఈ సినిమాకు హీరోగా నటించడంతో పాటు కథ, స్క్రీన్‌ప్లే అందించి దర్శకత్వం కూడా వహిస్తున్నారు. తన కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని జాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై సుధాకర్ చాగంటి నిర్మిస్తుండగా, సురేష్ యెర్రా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మేకర్స్ తాజాగా ఈ సినిమా సంగీత ప్రయాణాన్ని ప్రారంభిస్తూ తొలి పాట 'భజ గోవిందం' ఫుల్ వీడియోను విడుదల చేశారు. గతంలో విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు మంచి స్పందన లభించగా, ఈ పాట సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచుతోంది. 'రియాలిటీ' జీవితానికి ఆంథమ్‌లా నిలిచే ఈ పాట, జీవితంలోని చిన్న చిన్న విషయాల్లోనే ఆనందాన్ని వెతుక్కోవాలనే సినిమా ప్రధాన సందేశాన్ని అందంగా ఆవిష్కరిస్తోంది. థీమ్స్ సిసిరోలియో ప్రశాంతమైన, భక్తిభావంతో కూడిన మెలోడీని స్వరపరిచారు. సనారే అందించిన అర్థవంతమైన సాహిత్యం మన దగ్గర ఉన్నదానితో సంతృప్తిగా ఉండటం, మనం చేసే పనిని ప్రేమించడం, స్వయంగా ఎదగడం ఎంత ముఖ్యమో తెలియజేస్తోంది. జీవితంలోని బాధ్యతల మధ్య మన కోసం మనం కొంత సమయాన్ని కేటాయించుకోవాల్సిన అవసరాన్ని కూడా ఈ పాట గుర్తుచేస్తోంది. వైకోమ్ విజయలక్ష్మి వాయిస్ పాటకు ఆధ్యాత్మిక, ఆహ్లాదకరమైన అనుభూతిని అందించింది. సంగీతానికి తగ్గట్టుగా రూపొందించిన విజువల్స్‌లో పల్లెటూరి జీవితంలోని అందం కనిపిస్తుంది. కిరణ్ అబ్బవరం హోటల్ నడుపుతూ, స్నేహితులు, కుటుంబ సభ్యులతో విలువైన క్షణాలను ఆస్వాదించే సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. ఆయన సహజమైన నటన, హావభావాలు రోజువారీ జీవితంలోని చిన్న చిన్న సంఘటనలకు ప్రత్యేకమైన అందాన్ని తీసుకొచ్చాయి. ప్రతి సన్నివేశం నిజ జీవితానికి దగ్గరగా, మనసుకు హత్తుకునేలా ఉంది. ఆకట్టుకునే సంగీతం, ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే భావోద్వేగాలతో 'భజ గోవిందం' 'రియాలిటీ' సినిమాకు తగిన ఆంథమ్‌గా నిలుస్తోంది.

జడి సినిమా గ్లింప్స్ విడుదల..

ఒడియాలో ఘన విజయం సాధించిన 'జడి చిత్రాన్ని మెగా ప్రొడక్షన్స్ అధినేత ఉడుగుల అశ్విని కుమార్ గౌడ్ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. శ్రీయాన్ష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాజల్ రే నిర్మించిన ఈ చిత్రానికి దివ్య జ్యోతి ఉదయ సింగ్ రచన, దర్శకత్వం వహించారు. సైలేంద్ర సమంతరాయ్, ప్రియంబద స్వైన్, ఆకాశ్ హోతా ప్రధాన పాత్రల్లో నటించగా.. సుశాంత్ దాస్ మహాపాత్ర, రబి మిశ్రా, బాలకృష్ణ నాయక్, కృష్ణ రౌత్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం కామెడీ క్రైమ్ డ్రామాగా తెరకెక్కింది. తాజాగా తెలుగు ప్రమోషన్స్‌లో భాగంగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ చూస్తుంటే.. ఈ కథ గ్రామీణ నేపథ్యంలో సాగుతుంది. కాలేజీ యువకుల మధ్య స్నేహం, అనుబంధాలతో ప్రారంభమై.. ప్రేమకథగా మారుతూ, స్నేహితుల మధ్య తలెత్తే విభేదాలు, సంఘర్షణలను ఆసక్తికరంగా పరిచయం చేస్తుంది. ప్రేమకథకు మించి జీవితంలోని విభిన్న భావోద్వేగాలు, బంధాలను ఈ చిత్రం ఆవిష్కరించనుంది.





'జో జో' కాషన్ 2 సినిమా ఇంట్రెస్టింగ్ వీడియో రిలీజ్

హీరో, హీరోయిన్‌ని ప్రేమిస్తానంటాడు.. దానికి బదులుగా"పడుచు పిల్ల కానొస్తే... ఓ నాలుగు దినాలు వెనక పడి... పని కానిచ్చుకొని... పారిపోయే టైపా? ఇష్టపడిన పిల్లని దాని బాధ్యతలతో సహా పెళ్ళి చేసుకొని దాన్ని జీవితాంతం మోసెంత గుండకాయ ఉన్న మొగోడి టైపా అని" ఆ పిల్ల ప్రశ్నిస్తాది .. దానికి హీరో బదులిస్తూ.. "సత్య ప్రమాణికంగా చెబుతున్నా ఒకతూరి మాట ఇచ్చినానంటే మడమ తిప్పని వంశం మాది... బాలయ్య బాబు టైపు" అని హీరో గడుసుగా సమాధానం ఇస్తాడు. హీరోయిన్ మరి హీరోని ప్రేమిస్తాదా! అని తెలియాలంటే మాత్రం 'జో జో' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. కృష్ణ కమల్ , మహి హీరో హీరోయిన్లుగా రూపొందుతోన్న రూరల్ కామెడీ డ్రామా 'జో జో'. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతోన్న ఈ సినిమా ప్రముఖ దర్శకుడు దేవకట్టా సమర్పణలో కిరణ్ జయ్ కుమార్ దర్శకుడిగా రూపొందుతోంది. విజయం బ్యానర్‌పై విజయ్ కృష్ణ లింగమనేని ఈ సినిమాను నిర్మిస్తున్నారు.